

బుధవారం యుపిలోని నోయిడాలో ఇండస్ ఫుడ్‌ప్రదర్శనను ప్రారంభించిన కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, బాబా రామ్‌దేవ్

# విచారణకు వెళ్లండి

>> అనుమతించినా, ఆయన విచారణ గదికి దూరంగా వుండాలని ఆంక్షలు విధించింది. న్యాయవాది విచారణ గదిలోనే తనతో పాటు వుండాలన్న కెటిఆర్ వినతిని హైకోర్టు తిరస్కరించింది. న్యాయవాదిని విచారణ గదిలో వుండేలా ఆ దేశించడం కుదరదని స్పష్టం చేసింది. విచారణ గదికి కొంత దూరంగా విచారణ కనిపించేలా లైబ్రరీలో కూర్చునేందుకు అనుమతించింది. ఇందుకు సంబంధించిన ఏరా ్పట్లు ఎసిబి కార్యాలయంలో వున్నాయా...? లేవా...? అని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించగా వివరాలు కనుగొని చెబుతానని ఆయన బదులిచ్చారు. కెటిఆర్ వెంట న్యాయవాదిని తీసుకువెళ్లేందుకు నిబంధనలు అంగీకరించవని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి చెప్పారు. అయితే గతంలో వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డిని సిబిఐ విచారించిన సమయంలో న్యాయవాదిని అనుమతించిన విషయాన్ని కెటిఆర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కెటిఆర్ లంచ్‌మోషన్ పిటిషన్ ఉదయం ఒకసారి, మధ్యాహ్నం మరోసారి వాయిదా పడింది. దీనిపై సాయంత్రం హైకోర్టు ధర్మాసనం తీర్పు ఇస్తూ కెటిఆర్ వె ంట రాంచందర్ రావు అనే న్యాయవాది వెళ్లేందుకు అనుమతించింది, గురువారం జరిగే ఎసిబి విచారణకు కెటిఆర్ హాజరు కావాలని, అక్కడ స్టేట్‌మెంట్ రికార్డులో ఏ మైనా అనమానం వుంటే తమను సంప్రదించాలని హైకోర్టు పేర్కొంది. అయితే తన విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలన్న కెటిఆర్ వినతిని హైకోర్టు ధర్మా సనం తిరస్కరించింది. చట్టప్రకారం ఇది సాధ్యం కాదని పేర్కొంది.

**కెటిఆర్ విచారణకు ఎసిబి కార్యాలయంలో ఏర్పాట్లు**

ఇదిలావుండగా ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించిన కేసుపై కెటిఆర్‌ను విచారించేందుకు ఎసిబి కార్యాలయంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్రధాన కార్యాలయంలో కెటిఆర్‌ను ఎసిబి డైరక్టర్ డాక్టర్ తరుణ్ జోషి నేతృత్వంలోని అధికారుల బృందం విచారించనుంది. ఈ నెల ఆరవ తేదీనే కెటిఆర్‌ను వి చారించాల్సి వుండగా తన వెంట న్యాయవాదిని అనుమిస్తేనే విచారణకు వస్తానని కెటిఆర్ మొండికేయడం తెలిసిందే. ఇందుకు ఎసిబి అధికారులు అంగీకరించక పోవడ ంతో ఆయన వెనుదిరిగారు. దీనిపై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ వేసి కొంతమేర విజయం సాధించారు. కాగా గురువారం నాడు కెటిఆర్‌ను ఎన్ని గంటల పాటు విచారించనున్నారనేది ఆసక్తికరకంగా మారింది. ఫార్ములా ఈ కార్ రేసుపై సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను బుధవారం నాడు ఎసిబి అధికారులు విచారించి ఆయన వాంగ్మూలం తీసుకోవడంతో గురువారం నాడు కెటిఆర్ విచారణకు మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. కెటిఆర్ విచారణ సందర్భంగా ఎసిబి కార్యాల యం వద్ద బిఆర్ఎస్ శ్రేణులు ఎవరు రాకుండా వుండేందుకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అంతా కెటిఆర్ ఆదేశాల మేరకే..

>> మా జీ మంత్రి, మొదటి ముద్దాయిగా వున్న కెటిఆర్‌ను విచారించాలని భావించిన ఎసిబి కొన్ని కారణాల వల్ల ఇది కుదరక పోవడంతో బుధవారం నాడు రెండవ ముద్దాయి గా వున్న సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను నాలుగు గంటలకు పైగా విచారించారు. కాగా ఎసిబి విచారణలో అర్వింద్ కుమార్ కుండ బద్దలు కొట్టినట్లు తెలిసింది. ఫార్ములా ఈ కార్ రేసులో హెచ్‌ఎండిఎకు చెందిన 55 కోట్ల రూపాయల నిధులను ప్రైవేటు సంస్థకు బదలాయించిన మాట నిజమేనని, ఇదంతా నిబంధనలను పాటించకుండా జరిగిందేనని ఆయన అంగీకరించినట్లు తెలిసింది. ఈ విషయంలో తాను తప్పుచేసినట్లు ఆయన అంగీకరిస్తూనే ఇందుకు నాటి మంత్రి కెటిఆర్ ప్ర ధాన కారణమని వెల్లడించారని సమాచారం. అప్పట్లో పురపాలక శాఖ మంత్రిగా కెటిఆర్ వుండడంతో ఆయన ఆదేశాలను పాటించాల్సి వచ్చిందని అర్వింద్ కుమార్ వె ల్లడించినట్లు సమాచారం. 55 కోట్ల రూపాయల నిధుల బదలాయింపులో 45 కోట్ల రూపాయలను విదేశీ సంస్థకు, విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించడం ఆర్‌బిఐ నిబం ధనలకు విరుద్ధమని మీకు తెలియదా...? అని ఎసిబి అధికారులు అడిగిన ప్రశ్నకు అర్వింద్ కుమార్ మౌనం వహించారని సమాచారం. ఇదే విషయమై మళ్లీ ప్రశ్నిస్తే ఆ పరిస్థితుల్లో విధిలేక చేయాల్సి వచ్చిందని ఆయన చెప్పినట్లు తెలిసింది. కేబినెట్ అనుమతి లేకుండా ప్రభుత్వ నిధులను భారీగా మళ్లించడం నేరం అనే విషయం మీకు తెలుసా...? బిజినెస్ రూల్స్‌ను పాటించారా...? అని ఎసిబి అధికారుల ప్రశ్నలకు కూడా అర్వింద్ కుమార్ జవాబు చెప్పేందుకు తడబడినట్లు తెలిసింది. కొన్ని సంద ర్భాలలో మాపై ఒత్తిళ్లు వుంటాయి, ఇవి కొన్నిసార్లు తీవ్రంగా వుంటాయి...ఇటువంటి సమయాలలో మేము ఏమీ చేయలేము...ప్రభుత్వం చెప్పినట్లు నడచుకోవాలిసిం దే...అని అర్వింద్ కుమార్ చెప్పినట్లు తెలిసింది. ఫార్ములా ఈ కార్ రేసులో భాగస్వామి అయిన గ్రీన్ కో నుంచి బిఆర్ఎస్ పార్టీకి 41 కోట్ల రూపాయల ఎన్నికల బాం డ్లు అందిన విషయం తనకు తెలియదని, దీని గురించి తాను మీడియాలో చూశాకే తెలుసుకున్నానని అర్వింద్ కుమార్ చెప్పినట్లు తెలిసింది. అప్పట్లో సిఎం తనయుడై న కెటిఆర్ ఆదేశాలను తాను పాటించాల్సి వచ్చిందని, ఆ సమయంలో ఆయన ఆదేశాలను పాటించనని చెప్పే పరిస్థితులు లేవని అర్వింద్ కుమార్ చెప్పారని తెలిసిం ది. కాగా అర్వింద్ కుమార్‌ను నాలుగు గంటలకు పైగా విచారించిన ఎసిబి అధికారులు ఆయన వాంగ్మూలం తీసుకున్నారని తెలిసింది. అవసరం అయితే మరోసారి వి చారణకు రావాలని కోరినట్లు తెలిసింది. కాగా ఈ కేసులో గురువారం నాడు కెటిఆర్‌ను విచారించనున్న ఎసిబి అధికారులు ఆ తరువాత హెచ్‌ఎండిఎ విశ్రాంత అధికా రి బిఎల్ఎన్ రెడ్డిని విచారించనున్నారు. దీని తరువాత ముగ్గురిని కలిపి ఒకసారి విచారించే వీలుందని తెలిసింది. ఇదే సమయంలో ఫార్ములా ఈ కార్ రేసుకు సంబం ధించి తెలుగు రాష్ట్రాల్లో గ్రీన్ కో కార్యాలయాలలో నిర్వహించిన సోదాల్లో వెలుగుచూసిన సమాచారం ఆధారంగా వీరిని వేరు వేరుగా లేదా కలిపి మరోదఫా విచారిం చే వీలుంది,

# షేక్ హాసీనాకు భారత్‌లో వీసాగడువు పెంపు

## అటు బంగ్లాదేశ్‌లో ఆమె పాస్‌పోర్టు రద్దు

**న్యూఢిల్లీ, జనవరి 8:** భారత్‌లో ఆశ్రయం పొం దుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హాసీనా పాస్‌పోర్టును అక్కడిప్రభుత్వం రద్దుచేసిన వేళ భారత ప్రభుత్వం హాసీనా వీసాగడువును పొడిగించింది. ఆమెపై స్వదేశంలో ఎన్నో ఆరోపణలు వస్తున్నాయి. 500కుపైగా జరిగిన హత్యకేసుల్లో ఆమె ప్రమేయం ఉందని ఆమెను విచారించాల్సి ఉన్నందున తమకకు అప్పగించాలని భారత్‌పై బంగ్లాదేశ్ ఒత్తిడి తెస్తోంది. అక్కడితో ఆగకుండా హాసీనా హయంలో పనిచేసిన మొత్తం 99 మంది పాస్‌పోర్టులను కూడా రద్దుచేసింది. పనిలోపనిగా భారత్‌లో ఉంటున్న హాసీనా పాస్‌పోర్టును కూడా రద్దు చేసింది. వీరందరికి దౌత్యపరమైన పాస్‌పోర్టులు ఉంటాయి. ఈక్రమంలో బారత ప్రభుత్వం హాసీనా భారత్‌లో మరికొంతకాలం ఉండే విదంగా ఆమె వీసా గడువును పొడిగించిందని సమాచారం.

# అవసరం 'జమిలి'

>> చూపుతున్నారని ఆమె ప్రశ్నించారు. సమావేశం తర్వాత కమిటీ సభ్యులు 39 మందికికూడా 18 వేల పేజీల పత్రాలున్న భారీ స్యూట్‌కేస్‌లను అందించారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపి సంజయ్‌సింగ్ తనకు ఇచ్చిన స్యూట్‌కేస్‌తో ఉన్న ఫోటోను తన ఎక్స్ ఖాతాలో షేర్‌చేసారు. ఈ జెపిసికి ఇచ్చిన నివేదిక వేలాదిపేజీలతో ఉంది. అదే నివేదికను ఇపుడు సభ్యులందరికీ పంపిణీచేసారని సింగ్ తన సోషల్‌మీడియా పోస్టులోపేర్కొన్నారు. బిల్లుకు మద్దతుగా ప్రసంగించినెంపిలు ఇటీవల జరిగిన హర్యానా, మహారాష్ట్ర ఎన్నికలను ఉదహరిస్తున్నారు. 1967 వరకూ దేశంలో ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగాయని అందుకు ఎలాంటి అభ్యంతరాలు రాలేదన్నారు. అయితే విపక్ష ఎంపిలు మాత్రం ఈ బిల్లువల్ల రాష్ట్రాల హక్కులు హరిస్తుందని వాదించినట్లు సమాచారం. ఎన్డీయే పక్ష సబ్యులు 1957లో ఆరేడు రాష్ట్రాల అసెంబ్లీలను ముందస్తుగానే రద్దుచేసి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించారని, ఆసమయంలో ఆనాడు ఉన్న చట్టసభలకు ఛైర్మన్‌గా ఉన్న వ్యక్తి రాష్ట్రపతి అయ్యారని కూడా గుర్తుచేసారు. మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్ అసెంబ్లీల ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలు జరిగిన కొద్దినెలలకే జరిగాయని ఆ తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు కూడా జరిగినట్లు సభ్యులు గుర్తుచేసారు. మొత్తం 39 మంది సభునయలున్న జెపిసి 129వ రాజ్యాంగ సవరణ బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలసవరణ బిల్లులపై చర్చిస్తారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లోనే ఈ బిల్లులను ఎన్డీయే ప్రభుత్వంప్రవేశపెట్టింది.

# నేను తప్పు చేయలేదు... ఎవరికీ భయపడను: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి8:** నేను తప్పు చేయలేదు... ఎవరికీ భయపడను, ఈ ఏడాది పోరాట నామ సంవత్సరంగా ముందుకు పోదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గులాబీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రత్యేక రాష్ట్రం సాధించిన కెసిఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంతో ఉంటానని తెలిపారు, ఒక్కొక్కరం కేసీఆర్ లాగా కొట్లాడుదాం.గ్రామగ్రామాన కథానాయకులను సృష్టిద్దాం అనిపార్టీ కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు.బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీడైరీ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కొత్త కమిటీలు వేసుకోవాలి. సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలి. బూత్ కమిటీ నుంచి గ్రామ, వార్డు, మండల, పట్టణ, జిల్లా, నియోజకవర్గ, అదే విధంగా రాష్ట్ర కమిటీలు వేసుకోవాలి. దీంతో పాటు కొత్త అధ్యక్షుడిని కూడా ఈ ఏడాది ఎంపిక చేసుకోవాల్సి ఉంది. అని కేటీఆర్ పేర్కొన్నారు

# 'స్థానికం' త్వరలో..

>> తీసుకెళ్లాలని ఆయన కోరారు. కాగా అంబెద్కర్‌ను అమమానపరిచిన అమిత్‌షాకు వ్యతిరేకంగా తెలంగాణలో కాంగ్రెస్ శ్రేణులు నిరసనలు పెద్దఎత్తున చేశారని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. అదేవిధంగా ప్రియాంకగాంధీ పై బిజెపి మాజీ ఎంపి బిధూరి చేసిన వ్యాఖ్యలపై కూడా ఖండిస్తూ పెద్దఎత్తున నిరసనలు చేపట్టడమే కాకుండా మహిళల పట్ల బిజెపి వైఖరిని క్షేత్రస్థాయిలో వివరించే ప్రయత్నం చేశామని తెలిపారు. ఓవైపు కేంద్ర ప్రభుత్వ ప్రజా విధానాలు ప్రజలకు వివరిస్తూ మరోవైపు కాంగ్రెస్ పార్టీభావజాలం యువతలోకి తీసుకెళ్ళే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు.అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు.అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కలిగిన 6 గ్యారంటీలు అమలు చేస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన మొదటి రోజు నుంచే అమలు చేసేందుకు కృషి జరుగుతుందిఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కె.సి వేణుగోపాల్ పీఏసీ సమావేశానికి రావడం చాలా సంతోషం అన్నారు. ఆరు గ్యారంటీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రజల నుంచి మంచి స్పందన ఉంది అని అన్నారు.రాష్ట్రంలో రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా, 500 రూపాయలు బోనస్ లాంటి అనేక పథకాలు అమలు చేసాము.

## అర్వింద్ చెప్పిన ప్రకారమే

# నిధుల బదలీ

### ఇడికి ఇచ్చిన వాంగ్మూలంలో బిఎల్ఎన్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసు కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) విచా రణ బుధవారం మొదలయ్యింది. ఈ కేసులో మూడవ నిందితుడుగా వున్న హెచ్‌ఎండిఎ విశ్రాంత చీఫ్ ఇంజనీర్ బిఎల్ఎన్ రెడ్డిని ఈడీ అధికారులు తొమ్మిది గంటల కు పైగా సుధీర్ఘంగా విచారించారు. ఉదయం పదిన్నర గంటలకు బిఎల్ ఎన్ రెడ్డి బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి రాగా రాత్రి ఏడున్నర గంటల సమయంలో బ యటకు వచ్చారు. ఈడీ విచారణలో ఆ విభాగం అధికారులు బిఎల్ఎన్ రెడ్డిని 20కి పైగా ప్రశ్నలతో ఉక్కిబిక్కిరి చేశారని తెలిసింది. ఈడీ అధికారుల ప్రశ్నలకు బిఎ ల్ఎన్ రెడ్డి ఇబ్బందులకు గురైనట్లు కనిపించినా చివరగా తాను హెచ్‌ఎండిఎలో ఒక ఉద్యోగిని మాత్రమేనని, అప్పట్లో తన పై అధికారిగా వున్న సీనియర్ ఐఎఎస్ అధి కారి అర్వింద్ కుమార్ ఆదేశాల మేరకే నిధులను బదలాయించానని చెప్పారని తెలిసింది. హెచ్‌ఎండిఎకు చెందిన 55 కోట్ల రూపాయలను తాను ఎఫ్‌ఈఓకు బదిలీ చే సిన మాట నిజమేనని, ఇదంతా చట్ట ప్రకారం జరగని మాట కూడా నిజమేనని, అయితే పై అధికారిగా వున్న అర్వింద్ కుమార్ ఆదేశాలను తాను పాటించాల్సి వుం దని ఆయన చెప్పినట్లు తెలిసింది. ఫార్ములా ఈ కార్ రేసు గురించి తనకు పెద్దగా తెలియదని, ఈ రేస్ జరుగుతున్న సమయంలో తాను పదవీ విరమణకు దగ్గరగా వు న్నానని, ఆ సమయంలో పై అధికారుల ఆదేశాలను మన్నిం చకుంటే తనపై చర్యలు తీసుకునే అవకాశం వుందని బిఎల్ఎన్ రెడ్డి చెప్పారని తెలిసింది. బదిలీ చేసిన 55 కోట్ల రూపాయల నిధుల్లో 45 కోట్ల రూపాయలను హిమాయత్‌నగర్‌లోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు నుంచి లండన్‌లోని మరో సంస్థకు విదేశీ కరెన్సీ రూపం లో వెళ్లిందని ఆయన చెప్పా రని తెలిసింది. విదేశీ సంస్థకు విదేశీ కరెన్సీ రూపంలో నగదు బదలాయించే క్రమంలో ఆర్‌బిఐ అనుమతి తీసుకోవడం అవసరమని, అ యితే ఈ విషయం తనకు స్పష్టంగా తెలియదని ఆయన ఈడీ అధికారులకు చెప్పినట్లు సమాచారం. మొదటి రేస్ పూర్తయిన వెంటనే స్వల్ప వ్యవధిలోనే రెండవ రేస్ వుండడంతో ఇది రద్దు కాకుండా వుండాలంటే నిధుల బదలాయింపు తప్పనిసరి అని అర్వింద్ కుమార్ తనకు చెప్పడంతో తాను నిబంధనలను పక్కకుపెట్టి ముందుగా నే చెల్లింపులు చేయడం జరిగిందని బిఎల్ఎన్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఇదిలావుండగా ఫార్ములా ఈ కార్ రేసుకు సంబంధించి ఈడీ అధికారులు గురువారం నాడు సీనియర్ ఐఎఎస్ అధికారి అర్వింద్ కుమార్‌ను విచారించనున్నారు. ఈ కేసులో ఆయన రెండవ ముద్దాయిగా వుండడం తెలిసిందే. వాస్తవానికి ఆయన ఇంతకు ముందే ఈడీ అధికారుల ఎదుట విచారణకు హాజరు కావాల్సి వుండగా తనకు కొంత సమయం కావాలని అడిగి, గడువు తీసుకోవడం తెలిసిందే.ఈలోగా ఈడీఅధికారులు బుధవారం హెచ్‌ఎండిఎ విశ్రాంత అధికారి బిఎల్ఎన్ రెడ్డిని తొమి ్మది గంటలకు పైగా సుధీర్ఘంగా విచారించి నిధుల బదలా యింపుపై తమకు కావాలసిన సమాచారాన్ని, సమాధానాలను రాబట్టుకున్నారు. బిఎల్ఎన్ రెడ్డి చెప్పిన వివ రాల ఆధారంగా గురువారం నాడు ఈడీ అధికారులు అర్వింద్ కుమార్‌ను ప్రశ్నించే వీలుంది.

### తిరుపతిలో తొక్కిసలాట ఘటనపై సిఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి8:** తిరుపతిలో తొక్కిసలాట జరిగి భక్తులు మరణించిన ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడ్డ వారికి మెరుగైన సాయం అందించాలని ఏపీ ప్రభుత్వాన్ని కోరారు.



ప్రఖ్యాత బ్యాడ్మింటన్ కోచ్ పి. గోపీచంద్ బుధవారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌ను కలుసుకొన్న దృశ్యం

## స్పోర్ట్స్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయం

### సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి8:** క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ పేర్కొన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూ నివర్సి టీ, స్పోర్ట్స్ అకాడమీల ద్వారా క్రీడాకా రులను ప్రోత్స హించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శుభ పరిణామమని తెలి పారు.బుధవారం జూబ్లీహిల్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపిచంద్ సిఎం రేవం త్‌రెడ్డికి చెప్పారు.

# తిరుపతిలో తొక్కిసలాట: ఆరుగురు మృతి

>> తొక్కిసలాటతో ఈ విషాదం జరిగింది. పూర్తిగా టిటిడి ఉన్నతాధికారులు, విజిలెన్స్ అధికారులు, జిల్లా పోలీసు యంత్రాంగం అవగాహన లోపంతో, నియంత్రణలో వైఫల్యమే భక్తులు ప్రాణాలు కోల్పోవడానికి కారణమైందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బుధవారం రాత్రి జరిగిన ఈ విషాద సంఘటనపై సిఎం చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దర్శన టోకెన్ల కోసం వచ్చి ఇంత భారీగా భక్తులు మృతిచెందడం వైఫల్యంగానే సిఎం పేర్కొన్నారు. కాగా భక్తులను దర్శనాలకు రమ్మని టోకెన్లు జారీకంటే ముందే టోకెన్లు ఇవ్వడంతోనే ఈ తొక్కిసలాట జరిగిందనేది అక్కడ ప్రత్యక్షసాక్షుల భక్తుల మాటలు. వైకుంఠద్వార దర్శన ఉచిత టైమ్‌స్లాట్ టోకెన్లకోసం భారీగా తరలివచ్చిన భక్తుల మధ్య తోపులాట, తొక్కిసలాట జరగడంతోనే ఆరుమంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం, 20మందికిపైగా భక్తులు తీవ్ర అస్వస్థతకు గురవడం జరిగింది. మధ్యాహ్నం నుండే తిరుపతిలో భారీగా భక్తులు తరలివచ్చినా అటు టిటిడి క్యూలైన్ల నియంత్రణ, ఇటు పోలీసులు భద్రతలో నిర్లక్ష్యం వెరసి ఉన్నఫళంగా రాత్రి 9.30గంటల ప్రాంతంలో టోకెన్లు జారీచేయడంతో క్యూలైన్లలోకి చేరుకునేందుకు భక్తులు పరుగులుతీయడంతో తొక్కిసలాట జరిగింది. తిరుపతిలోని శ్రీనివాసం వసతి సముదాయం కౌంటర్‌ల వద్ద, సత్యనారాయణపురం, బైరాగిపట్టెడ పద్మావతి పార్కునుండి వెళ్ళే ప్రాంతాల్లో జరిగిన, తొక్కిసలాటలో తమిళనాడు సేలంకు చెందిన మల్లిక ,మరో ముగ్గురు మహిళలు, ఇద్దరు మగవాళ్ళు ప్రాణాలు కోల్పోయారు.. మరో 20మందివరకు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ సంఘటనలో వారిని రుయా,స్విమ్స్‌కు తరలించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు రుయాకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## వారం - వర్జ్యం

తేది : 09-01-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
దశమి మ.12.23
భరణి మ.3.06
వర్జ్యం : రా.2.25-3.56
దు.ఉ.10.31-11.16, 2) 2.58-3.43
శుభసమయం: ఉ.8.30-9.00,
సా.4.30-4.40
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** కాలాన్ని క్షణం కూడా వృధా చేయకుండా గడుపుతారు. మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తుంది.

**వృషభం:** మీ శ్రమ అధికారుల మెప్పును పొందటానికి మాత్రం సమయం పడుతుంది.

**మిథునం:** న్యాయపరమైన చిక్కులలో చిక్కుకున్న మీ వారిని రక్షించవలసిన బాధ్యత మీపై పడుతుంది.

**కర్కాటకం:** కొన్ని పనుల విషయంలో ఓర్పు వహించుట చాలా అవసరం. సోదరుల కలయిక.

**సింహం:** పెట్టుబడులకు, పాతవస్తువుల మరమ్మత్తులు సంభవమగును. ధనవ్యయం.

**కన్య :** కనుమరుగైన వస్తువులు దొరికే సూచనలు ఉన్నాయి. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

**తుల :** ఆశించిన ఋణాలు కొంత జాప్యం మీదట లభిస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** లోకం పోకడను తెలియజేసే విధంగా ఒక సంఘటన చోటు చేసుకుంటుంది.

**ధనుస్సు:** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. సాంకేతిక విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం:** దూరప్రాంతాల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యూహాలకు ప్రతివ్యూహాలు అమలుచేస్తారు.

**కుంభం:** జాయింట్ వ్యవహారాలలో వివాహ సంబంధములో అనుకోని వ్యక్తి సహకరిస్తాడు.

**మీనం :** క్రయ విక్రయాలను మునుపటి కన్నా వేగవంతంగా చేస్తారు. ఋణాలు తీరి ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# గ్రూప్-3 'కీ' విడుదల

>> పేర్కొంది. అభ్యంతరాలను ఇంగ్లీష్‌లో తెలపాలని టీజీపీఎస్సీ వెల్లడించింది. మరో రెండ్రోజుల్లో గ్రూప్2 'కీ' విడుదల చేసేందుకు కూడా ఏర్పాట్లు చేసింది. టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం బుధవారం మీడియాతో చిట్ చాట్‌లో ఈ విషయం ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని, టైం షెడ్యూల్ ప్రకారమే రిజల్ట్ వచ్చేలా పనిచేస్తున్నామని తెలిపారు.అభ్యర్థులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు. నిరుద్యోగులకు టీజీపీఎస్సీపై నమ్మకం కలిగేలా పనిచేస్తున్నామని చెప్పారు. ఫలితాల ఆలస్యానికి ఆస్కారమే లేదన్నారు. వీటితో పాటు ఈవో పరీక్షా ఫలితాలు కూడా ఇవ్వబోతున్నామని ఆయన ప్రకటించారు మార్చి 31 లోపల ఖాళీల జాబితా ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అదే జరిగితే 2025 ఏప్రిల్‌లో భర్తీపై కసరత్తు చేసి, మే నుంచి నోటిఫికేషన్లు ఇస్తామన్నారు. ఈ మేరకు ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూ లేని పోస్టులను 6 నుంచి 8 నెలల్లో పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గతంలో జరిగిన తప్పిదాలు కమీషన్‌లో ఇకపై జరగవని ఆయన మీడియాతో పేర్కొన్నారు. ఈ క్రమంలో షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పని చేస్తున్నామని,అభ్యర్థులెవరూ ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు. 2025 మార్చి 31లోగా పెండింగ్‌లో ఉన్న నోటిఫికేషన్ల ఫలితాలు ఇచ్చేస్తామని తెలిపారు. ఏ పరీక్ష ఫలితాలు కంప్లీట్ అయితే అవి వెంటనే ఇచ్చేస్తామన్నారు. గతంలోమాదిరిగా రిజల్ట్ విడుదలలో జాప్యం చేయకుండా త్వరగా ఫలితాలు ఇవ్వాలనే ఉద్దేశంతో ఉన్నామని పేర్కొన్నారు. వచ్చే వారం పది రోజుల తేడాలో గ్రూప్1,2,3 ఫలితాలు విడుదల చేస్తామని ప్రకటించారు.

## తిరుమల తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి8:** తిరుమల వైకుంఠ ఏకాదశి టికెట్ల కౌంటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో పలువురు మృతి చెందిన ఘటనపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుతో పాటుగా పాలకమండలి సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులకు సరైన వైద్య సేవలు అందించాలని కోరాను.

# పడకేసిన ఎత్తిపోతలు

>> కరవయ్యారు. లిఫ్టులపై ఆధారపడే రైతులవద్ద అంత పెద్ద మొత్తంలో నిధులు లేక మరమ్మతులు చేయించలేని దుస్థితి నెలకొంది. ఆయా నియోజకవర్గాల పరిధిలో నేతలు అధికారులతో ప్రతిపాదనలు పంపినా స్పందన ఉండటం లేదు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోకేశ్వరం మండలం కన్కపూర్ సమీపంలో గోదావరి నది ఒడ్డున నిర్మించిన ఎత్తిపోతల పథకం ముథోల్ ఎమ్మెల్యే జూన్‌లో ఒక కోటి 42లక్షల రూపాయలు మంజూరు చేయించారు. ఎత్తిపోతల పథకం సంబంధించిన అదనపుపైపులైను విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లీకేజిల మరమ్మతులు త్వరగా చేపట్టడంలో ఇంజనీర్లు విఫలమవుతున్నారు.నిధుల మంజూరు చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవడంతో ఈ లిఫ్ట్‌పై ఆధారపడిన అబ్దుల్లాపూర్,కన్కపూర్ జోహర్‌పూర్ వడ్‌తాల్‌చింతకుంట గ్రామలకు సాగునీరందించిన అవసరం ఎంతైనా ఉంది.

నిధుల కొరత ఉండటంతో ఎత్తిపోతల పథకాలు అధ్వానంగా మారాయి. రాష్ట్రంలో అత్యధిక ఎత్తిపోతల పథకాలు ఉండటంతో పాటు అధిక విస్తీర్ణంలో సాగునీరు అందిస్తున్న జిల్లాల్లో ఉమ్మడి నల్లగొండ,ఆదిలాబాద్ జిల్లాలవి ప్రథమ ద్వితీయ స్థానం. ప్రస్తుతం ప్రభుత్వ చేసిన ఆపరేష్ అండ్ మేంటనెన్స్ పనులకు సైతం బిల్లులు మంజూరు చేయకపోవడంతో మరమ్మతులకు నోచుకోవడం లేదు. కొన్ని నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మెదక్ జిల్లా వరప్రదాయిని అయిన మంజీరా నది. ప్రస్తుతం చిలిపచెడ్, కొల్చారం, పాపన్నపేట, టేక్‌మాల్, మెదక్, హావేళీఘనపూర్ మండలాల పరిధిలో సుమారు 30 మేర ప్రవహిస్తుంది. సాగునీటి ప్రాజెక్టులు లేకపోవడంతో జిల్లాలో కురిసిన వర్షాలకు వచ్చిన నీరంతా వృథాగా గోదావరిలో కలిసిపోతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని పాపన్నపేట, టేక్మాల్, కొల్చారం, కౌడిపల్లి మండలాల్లో ఇరిగేషన్ డెవల్‌పమెంట్ కార్పొరేషన్ రూ.లక్షలు వెచ్చించి ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. లిఫ్టుల కింద 200 నుంచి 800 ఎకరాల ఆయకట్టు ఉంది. కొత్తలో కొన్నేళ్లు ఎత్తిపోతల పథకాలు బాగానే పనిచేశాయి. రిపేర్‌కు వచ్చిన మోటర్లు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం నిర్వహణను రైతుల కమిటీలకు అప్పగించారు. కరెంటు బిల్లులు భారీగా మారడంతో వాటి రిపేర్ల కోసం పెద్ద మొత్తంలో డబ్బులు అవసరమవుతున్నాయి. ఈ నిర్వహణ లేక ఎత్తిపోతల పథకాలు నిరుపయోగంగా మారాయి. ఇటు రైతు కమిటీలు పట్టించుకోక అటు అధికారులు స్పందించి ఎత్తిపోతల పథకాల కింద ఉన్న పొలాలకు నీరు అందడం లేదు.గంగారం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కింద 500 ఎకరాల ఆయకట్టు ఉంది. చండూర్ లిఫ్ట్ కింద 800 ఎకరాల ఆయకట్టు ఉంది. ఫైజామాబాద్ ఎత్తిపోతల పథకం ద్వారా 800 ఎకరాలకు నీరందేది. అయితే నీటిని ఎత్తిపోస్తే మోటార్లు రిపేరయ్యాయి. కొల్చారం మండలం లిఫ్ట్‌కు సంబంధించిన మోటార్, ప్యానెల్ బోర్డులను మరమ్మతు చేయాల్సి ఉంది. పాపన్నపేట మండలం మల్లంపేట, కందిపల్లి, చిత్రియాల్ లిఫ్ట్ స్కీంలు కూడా రిపేర్‌లోనే ఉన్నాయి. తెలంగాణలో 19 యూనిట్లలో ఎన్నో ఇలా మరమ్మతులు పాక్షిక మరమ్మతులతో కూనారిల్లుతున్నాయి. ఇక తెలంగాణలో 37 కొత్త పథకాల మంజూరుకు ప్రతిపాదనలుచేశారు..65025 ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యం వీటి ప్రతిపాదనలు చేస్తున్నారు.

**లిఫ్ట్ స్కీమ్‌లోని రాగితీగ కోసం చోరిలు**

లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల మరమ్మతు నోచుకోవడంలేదంటే మరోవైపు దొంగలు కూడా రైతులను ఇబ్బంది పెడుతున్నారు. పలుచోట్ల అందులో ఉండే రాగితీగను తస్కరిస్తుండటంతో మోటార్లు ట్రాన్స్‌ఫార్ల పనిచేయకుండాపోయి ఒకప్పుడు సాగునీరందించిన పథకాలు నేడు నిరుపయోగంగా మారాయి.వర్షాధారంపై ఆధారపడి పంటలు..పథకాలు ఎక్కడికక్కడే లీకేజీలతో కొట్టుమిట్టాడుతున్నాయి. పైపులు, మోటార్లు వంటివి చోరీకి గురవుతున్నాయి. కొన్ని రైతు కమిటీలు చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేసిన ఉదంతాలు ఉన్నాయి. గతంలో మిర్చి, మొక్కజొన్న ఇతర వాణిజ్య పంటలు పండించే రైతులు ప్రస్తుతం వర్షాధారంపై ఆధారపడి శనగ వంటి ఒకటి, రెండు పంటలే పండిస్తున్నారు. ప్రభుత్వం స్పందిస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని రైతులు చెబుతున్నారు. పథకాలు మరమ్మతులకు గురై వేలాది ఎకరాల పొలాలు వర్షాధారంగా మారిన నేపథ్యంలో ఎత్తిపోతల పథకాలపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. మరమ్మతులకు గురైన పథకాలను ఉపయోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

# అరెస్ట్ భయంతో నోటికొచ్చినట్లు మాట్లాడుతున్న కెటిఆర్

### తెలంగాణ గోబెల్స్ హరీష్ రావు అబద్ధాల పుట్ట: పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

**హైదరాబాద్,జనవరి 8,ప్రభాతవార్త:** అవినీతి , అక్రమాలు చేసి దొరికిపోయి లొట్టపీసు ముఖ్యమంత్రి అని కేటీఆర్ బలిసి తిరిగి మాపైన ఎదురుదాడి చేస్తున్నాడని ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు అని పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి హెచ్చరించారు. గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ అరెస్ట్ భయంతో కేటీఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నాడని నిజానికి నువ్వే పెద్ద లొట్టపీసుగాడివి, పనికిరాని పెద్ద లొట్టపీసువి అని దూషించారు. కోర్టుల చుట్టు తిరుగుతు బయటపడటానికి నానా పాట్లు పడుతున్నావు. కెటిఆర్ ఇక రెండురోజులు ఆగు చర్లపల్లి జైలులో నీ లొట్టపీసు కథలు చెపుతువు అని ఎద్దేవా చేశారు. తెలంగాణ గోబెల్స్ హరీష్ రావు అబద్దాల పుట్ట గా తయారయ్యాడు. పదేళ్ల పాటు ఇచ్చిన హామీ లన్నింటిని అమలు చేయకుండా ఫామ్ హౌస్‌లో పడుకున్నోళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నారు? దళితుడిని సీఎం చేస్తానని మోసం చేశారు అని ఆవేదన చెందారు. మూడెకరాల భూమి ఇస్తానని వంచనచేశారని రాంమోహన్‌రెడ్డి ఆరోపించారు. డబల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇస్తామన్నారు ఇవ్వలేదని సూచించారు. దళిత బంధు అన్నారు ఏమైంది అని ప్రశ్నించారు. వాళ్ళుఇచ్చిన హామీలు ఇలా చెప్పుకుంటుపోతే ఎన్నో ఎగ్గొట్టారు తెలుస్తుందని ఆయన వివరించారు. ఇంకా సిగ్గు లజ్జలేకుండా మా ముఖ్యమంత్రి పైన విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. హామీల అమలుకు ఇంకా నాలుగేళ్ల సమయం ఉందని చెప్పారు. ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తాం ముందు పదేళ్ల మీ మోసాలకు హరీష్‌రావు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



బుధవారం బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్‌కోర్టు రూపొందించిన డైరీని ఆవిష్కరిస్తున్న తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే

# న్యాయవాదులు ప్రజలకు సత్వర న్యాయం అందించడానికి కృషి చేయాలి

### తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జనవరి 8 ప్రభాతవవార్త:** న్యాయవాదులు ప్రజలకు సత్వర న్యాయం అందించడానికి కృషి చేయాలని తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్‌కోర్టు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రఘురామ్‌రెడ్డి, ఎం. మధుసూదన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు వి.తిరుపతిరెడ్డి, వై.రంజిత్‌రెడ్డి, కోశాధికారి బి.కిరణ్‌కుమార్, కార్యవర్గ సభ్యుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో మహిళలు ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదు

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 8 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత ఏడాదిగా వినాశకరమైన కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. అత్యాచార కేసులు 28.94 శాతం, మహిళల హత్యలు 13 శాతం, కిడ్నాప్‌లు 26 శాతం పెరిగాయని విమర్శించారు. బుధవారం ఆయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. యేడాది కాంగ్రెస్ పాలనలో మహిళలు ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదని, పైగా సాధికారతకు బదులు వారిపై దాడులు చేశారని, ఇళ్లను పడగొట్టారని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏఐసిసి ఫేక్ న్యూస్‌ను వ్యాపింపజేసే వ్యక్తులతో నిండిపోయిందని కూడా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ చేసేది పాలన కాదని, మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వమని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ భద్రత ఇస్తామని వాగ్దానం చేసిందని, కానీ భద్రత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. మహిళల ప్రాథమిక గౌరవం కూడా దాడికి గురవుతోందన్నారు. కాంగ్రెస్ హయాంలో 10వేల మంది బహిరంగ ప్రదేశాల్లో వేధింపులకు గురయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ అబద్ధాలు, దోపిడీదారు, విధ్వంసకర పార్టీగా మారిందని తీవ్రంగా ఆరోపించారు.


# ఫార్ములా ఇ కార్ రేస్‌పై కెటిఆర్ ఎసిబి విచారణకు హాజరైతే తప్పేంటి

### విచారణలో పొంతనలేని సమాధానాలు చెబితే అరెస్టు చేసే వీలుంది

### ఎసిబి మాజీ డిజి పూర్ణచంద్ర రావు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫార్ములా ఈ కార్ రేసుపై ఎసిబి నమోదు చేసిన కేసులో మాజీ మంత్రి కెటిఆర్ విచారణకు హా జరైతే తప్పేంటని, ఆయన వెంట న్యాయవాది అవసరం లేదని ఎసిబి మాజీ డిజి పూర్ణచంద్రరావు తెలిపారు. ఈ కేసుపై బుధవారం నాడు ఆయన మీడియాతో మా ట్లాడుతూ ఇది పూర్తిగా ఫిట్ కేసుగా తెలిపారు. ఇందులో డబ్బుల బదలాయింపు జరిగిందని కెటిఆర్ స్వయంగా అంగీకరించారని, ఇందుకు తానే బాధ్యుడని కూడా చెప్పారని, ఇదే విషయాన్ని ఆయన ఎసిబి అధికారులకు చెప్పుకోవచ్చని పూర్ణచంద్ర రావు తెలిపారు. ఫార్ములా ఈ కార్ రేసులో ఏం జరిగిందనేది ఎసిబి విచారణలో తేలుతుందని ఆయన వెల్లడించారు. ఎసిబి విచారణపై వస్తున్న విమర్శలు సరికాదని ఆయన తెలిపారు. ప్రభుత్వ నిధులు పోవడం కాదు, ఇవ్వడానికి ప్రయత్నించినా అది నేరమేనని ఆయన తెలిపారు. ప్రభుత్వానికి నష్టం కలిగిస్తే అది క్రిమినల్ కేసు అవుతుందని, ఈ కేసులో కెటిఆర్ క్రియాశీలకంగా వున్నారని ఎసిబి చెబుతోందని ఆయన తెలిపారు. ప్రతీ విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతే ఎసిబి అధికారులు దేనిపైనా అయినా ఒక నిర్ణయానికి వస్తారని, దీని తరువాతే కేసు నమోదు చేస్తారని ఆయన తెలిపారు. ఈ కేసుకు సంబంధించి నోట్ ఫైల్‌లో ఆధారాలు వుండవచ్చని, ఆధారాలు లేకుండా ఏమీ చేయలేరని, కచ్చితమైన ఆధారాలు వుండవచ్చ ని ఈ నేపథ్యంలోనే ఎసిబి విచారణ చేబట్టిందని ఆయన వెల్లడించారు. ఈ కేసులో ప్రభుత్వ నిధుల బదలాయింపు జరిగిన మాట నిజమేనని కెటిఆర్ అంగీకరిస్తున్నా రని, ఇదే విషయాన్ని ఆయన విచారణాధికారుల ఎదుట చెప్పవచ్చని పూర్ణచంద్ర రావు తెలిపారు. ఈ కేసులో ఎసిబి అధికారులు ఇప్పటికే కొన్ని ఆధారాలు సేకరించి వుంటారని, మరిన్ని ఆధారాలు లభించే వీలుందని, ఇదంతా విచారణ సాగేకొద్దీ వెలుగు చూస్తాయని ఆయన తెలిపారు. అయితే విచారణలో పాల్గొనే వారు పొంతన లేని సమాధానాలు చెబితే ఎసిబి అధికారులు అరెస్టు చేసే అవకాశం కూడా వుంటుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రముఖ రచయిత ప్రీతిష్ నంది కన్నుమూత



**న్యూఢిల్లీ, జనవరి 8:** ప్రముఖ నిర్మాత, మాజీ ఎంపి భారతీయ కవి ప్రీతిష్ నంది 73వ ఏట పరమపదించారు. ఆయన మృతిచెందిన వార్తను ప్రముఖ నటుడు రాజకీయ నాయకుడు అనుపమ్‌ఖేర్ తన సోషల్‌మీడియా ఖాతాలో ధృవీకరించారు. ముంబయిలో తన తొలినాళ్లలో ఆయనే తనకు మార్గదర్శకం అని ఆయన పేర్కొన్నారు. ఆయన మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని చెప్పారు. ప్రీతిష్‌నంది సుర్, కాంటే, ఝంకార్ బీట్స్, ఛమేలి, హజారోంకీ ఖ్వాషియాం ఐసీ, ప్యార్‌కే సైడ్ ఎఫెక్ట్స్ వంటి చిత్రాలను నిర్మించారు. అలాగే ఫోర్‌మోర్ షాట్స్ ప్లీజ్ పేరిట వెబ్‌సిరీస్‌ను కూడా నిర్మించింది. ప్రీతిష్ నంది మహారాష్ట్రనుంచిరాజ్యసభ సభ్యుడిగా కూడా కొనసాగారు. ఆనాటి సమైక్య శివసేననుంచి ఆయన రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించారు. ప్రముఖ మీడియా టివి వక్తగాను, చిత్రనిర్మాత, జంతుపరిరక్షక న్యాయవాది, టివిస్ట్రీ మింగ్ కంటెంట్ సృష్టికర్తగా కూడా పేరుప్రఖ్యాతులు సాధించారు. 1951లో బీహార్‌లోని భాగల్పూర్‌లో జన్మించిన ప్రీతిష్‌నంది సుదీర్ఘకెరీర్ కొనసాగించారు.

# మతోన్మాదానికి వ్యతిరేకంగా కళారూపాలు

### సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### అంగరంగవైభవంగా ఇండియన్ ప్యూపిల్స్ థియేటర్ అసోసియేషన్ 90 వసంతాల వేడుకలు



ఇప్టా వేడుకల్లో సిపిఐ ఎమ్మెల్యే సాంబశివరావు, ఆర్‌వి.రామారావు, వెంకటేశ్వరరావు, ఎస్వీసత్యనారాయణ, రాజేశ్వరరావు, ఉప్పలయ్య, ప్రసాద్ తదితర అతిథులు

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 8 ప్రభాతవార్త :** దేశంలో నానాటికీ పెరిగిపోతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా కళారూపాలను రూపొందించి ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నాటి నుండి నేటివరకు దేశంలో ప్రజల సాంస్కృతిక మేల్కొపులులో ఇప్టామూలాలు ఇమిడివున్నాయని స్పష్టం చేశారు. సామాజిక బాధ్యత, జాతీయ సమైక్యతపై అవగాహన పెంచే లక్ష్యంతో దేశంలోని అభ్యుదయ కవులు, రచయితలు, కళాకారులతో ఆవిర్భవించిన ఇప్టా కైఫీ, అజ్మీ, సాహిర్ లుధియాన్వీ, మోహన్ సెగల్, షబానాఅజ్మీ, నాగభూషణం, రాజనాల, అల్లు రామలింగయ్య వంటి ఎందరో మహోన్నత రచయితలను, నటీనటులను చిత్రపరిశ్రమకు అందించిన ఘనత ఇప్టాదేనని స్పష్టం చేశారు. సామాజిక బాధ్యత, సమైక్యతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నాటకం, పాటలు, నృత్యాల రూపకాలను రూపొందించి భారత సాంస్కృతిక వారసత్వాన్ని పునరుద్ధరించాలని సాంబశివరావు కోరారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల నుండి ఉద్భవించిన ప్రసిద్ధ పాటలు, నాటకాల గొప్ప సంప్రదాయాన్ని మనం గుర్తుంచుకోవాలని సూచించారు. భారత రాజ్యాంగం రక్షణకై రోజురోజుకు పెరుగుతున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా పాటలు, దృశ్య కళల ప్రదర్శనలతో ప్రజలను చైతన్యపరచాలన్నారు. సామ్యవాద, జాతీయవాద, స్వేచ్ఛ, ఆర్థిక, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య సంస్కృతి, నాటకం, పాటలు, నృత్యాల రూపంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇప్టా, అరసంలు పనిచేయాలని కూనంనేటి సాంబశివరావు పిలుపునిచ్చారు. ఇప్టా, తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో మంగళవారం అరస రం జాతీయ నాయకుడు ఆర్.వి.రామారావు అధ్యక్షతన జరిగిన ఇండియన్ ప్యూపిల్స్ థియేటర్ అసోసియేషన్ ఇప్టా 90 వసంతాల వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాంబశివరావు గౌరవ అతిథులు ప్రముఖ సినీనటుడు మాదాల రవి, సినీనిర్మాత మద్దినేని రమేష్, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎస్వీ సత్యనారాయణ, ఇప్టా రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు, జానకిరామ్, ప్రజానాట్యమండలి వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలయ్య, అరసం తెలంగాణ రాష్ట్రాధ్యక్షుడు పల్లేరు వీరాస్వామి తదితరులు పాల్గొనగా ప్రజా నాట్యమండలి నాయ కుడు నల్లూరి వెంకటేశ్వరరావు, రచయిత ప్రతాప్‌రెడ్డి, కవి డా. ఎ.ప్రసాద్, కూనంనేని సాంబశివరావు తోసహా పలువురు ప్రముఖులను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

# జైళ్ల శాఖలో మరిన్ని సంస్కరణల అమలు

### ఖైదీలకు ఉచిత న్యాయ సలహా

### జైళ్లలో ఖైదీలకు గంజాయి, మద్యం సరఫరా అవాస్తవం, అసాంఘిక కార్యకలాపాలు లేవు

### అల్లు అర్జున్ విడుదల నిబంధనల మేరకే జరిగింది: జైళ్ల శాఖ డిజి సౌమ్యా మిశ్రా వెల్లడి

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** రాష్ట్ర జైళ్ల శాఖలో మరిన్ని సంస్కరణలు అమలు చేస్తామని డిజి సౌమ్యా మిశ్రా అన్నారు. ఇందులో భాగంగా జైళ్లలో వుండే ఖైదీలకు ఉచిత న్యాయ సలహా అందిస్తున్నామని ఆమె తెలిపారు. చంచల్‌గూడ జైలు ప్రధాన కార్యాలయంలో బుధవారం నాడు జైళ్ల శాఖ 2024 ఏడాది వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2023 తో పోలిస్తే 2024లో తెలంగాణ జైళ్లలో ఖైదీల సంఖ్య పెరిగారని తెలిపారు. ఇందుకు అనేక కారణా లు వున్నాయని ఆమె అన్నారు. జైళ్లలో ఖైదీలు పెరిగినపుడు బ్యారక్‌లలో సమస్యలు రాకుండా ఖాళీ గా వున్న ఇతర జైళ్లలో కొందరు ఖైదీలను బదిలీ చేస్తా మని ఆమె వెల్లడించారు. ఇరుక బ్యారక్‌లలో ఖైదీలను వుంచేందుకు జైలు మాన్యువల్ అనుమతించదని ఆమె అన్నారు. జైళ్లలో వుండే ఖైదీలలో రిమాండు ఖైదీలతో పాటు శిక్ష పడ్డ వారు కూడా వుంటారని, ఎవరి కేటగిరిని బట్టి వారిని ఒక్కోచో ట వుంచుతామని ఆమె తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా అన్ని జైళ్లలో 41, 138 మంది ఖైదీలు వున్నారని, 2023లో ఈ సంఖ్య 31,428గా వుండేదని సౌమ్యా మిశ్రా తెలిపారు. ప్రస్తుత మున్న ఖైదీలలో అండర్ ట్రయల్ ఖైదీలు అత్యధిక ంగా 30,153 మంది వున్నారని, వీరి తరువాత హత్య కేసుల్లో వున్న వారు 2754 మంది, డ్రగ్స్ కేసుల్లో వున్న వారు 6311, పోస్కో చట్టం కింద వున్న వారు 3750, శిక్షలు పడ్డ ఖైదీలు 3572 మంది వున్నారని ఆమె తెలిపారు. వీరిలో 2875 మంది మహిళా ఖైదీలున్నారని ఆమె తెలిపారు. డ్రగ్స్ కేసులు, పోస్కో కేసుల్లో నిందితులుగా వుంటూ జైళ్లకు వస్తున్న వారి సంఖ్య ఇటీవల కాలంలో పెరిగిందని ఆమె వెల్లడించారు. ఇదే సమయంలో ఉగ్రవాదులు, తీవ్రవాదులు, పిడి కేసుల్లో నిందితుల సంఖ్య తగ్గిందని ఆమె అన్నారు. జైళ్లలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం వాటిని పర్యవేక్షిస్తున్నామని, గత ఏడాది జైళ్ల నుంచి ఖైదీలు పారిపోవడం వంటి ఘటనలు జరగలేదని ఆమె తెలిపారు. ఖైదీలను వారి కుటుంబీకులు కలిసేందుకు ఈ ములాఖత్‌లను ఏర్పాటు చేయగా ఇది విజయవంతంగా అమలవుతుందని ఆమె తెలిపారు. జైళ్లలో వుండే బీద ఖైదీలు బెయిల్ పొందేందుకు సహకరించామని, వారికి ఉచిత న్యాయ సలహా అందిస్తున్నామని డిజి సౌమ్యా మిశ్రా తెలిపారు. రా ష్ట్రంలోని జైళ్ల నుంచి 2024లో 483 మంది ఖైదీలు విడుదల కాగా 1932 కేసుల విచారణ జరిగిందని ఆమె చెప్పారు. 2024లో 303 మంది ఖైదీలకు నిబంధనల మేరకు పెరోల్ ఇచ్చామని ఆమె తెలిపారు. శిక్ష పడ్డ ఖైదీలు తమ కుటుంబాలను ఆదుకునేందుకు రుణ సౌకర్యం కల్పించామని, ఈ రుణాలను ఖైదీలకు లభించే వేత నాల నుంచి మినహాయించుకుంటామని ఆమె వెల్లడించారు. స్కిల్ డెవలప్ కింద 2650 మంది ఖైదీలకు పలు పథకాల కింద శిక్షణ ఇచ్చామని, వారంతా వృత్తి నైపుణ్యంలో తర్ఫీదు పొందారని ఆమె చెప్పారు. జైళ్లలో ఖైదీలు నిర్వహిస్తున్న పరిశ్రమలు బాగానే పనిచేస్తున్నాయని సౌమ్యా మిశ్రా అన్నారు. నిరక్షరాస్యులైన ఖైదీలో 12 650 మంది ఖైదీలను అక్షరాస్యులను చేశామని ఆమె తెలిపారు.

జైళ్ల శాఖ ఆధ్వర్యంలో 29 పెట్రోల్ బంకులు వుండగా కొత్తగా మరో నాలుగు ప్రారంభించామని ఆ మె వెల్లడించారు. జైళ్లలో ఖాళీగా వున్న స్థలాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, ఖమ్మం జిల్లా మధిలో కొత్తగా సబ్ జైలును ప్రారంభిస్తున్నామని ఆమె తె లిపారు. జైళ్లలో గంజాయి, మద్యం సరఫరా జరుగుతుందనేది అవాస్తవమని, అసాంఘీక కార్యకలాపాలు కూడా నిజం కాదని ఆమె పేర్కొన్నారు. జైళ్లలో సిబ్బంది కొ రత పెద్దగా లేదని, ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తున్నామని డిజి సౌమ్యా మిశ్రా తెలిపారు. జైళ్ల శాఖ లో మౌలిక వసతులను మరింత పెంచడంతో పాటు జైలు మ్యూజియం ఏర్పాటు చేయనున్నామని ఆమె పేర్కొన్నారు. సినీ నటుడు అల్లు అర్జున్ విడుదలపై వస్తున్న విమర్శలు సరైంది కాదని ఆమె తెలిపారు. అల్లు అర్జున్ జైలుకు వచ్చిన తరువాత అంతా నిబంధనల మేరకే జరిగిందని, ఆయన ఒక రోజు రాత్రి అండర్ ట్రయల్ ఖైదీగానే వున్నారని, మరుసటి రోజు ఉదయం నిబంధనల మే రకే విడు దల అయ్యారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ డిఐజి రాంచందర్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఒత్తిళ్లకు మా ప్రభుత్వం తలొగ్గదు

### ధరలు పెంచితే మద్యంప్రియులపై భారం

### బీర్ల ధరలపై రిటైర్డ్ జడ్జీతో కమిటీ వేశాం

### ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడి




బుధవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి8:** తెలంగాణకు కింగ్ ఫిషర్ బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు యునైటెడ్ బేవరేజస్ రాష్ట్ర బేవరేజ్ కార్పొరేషన్‌కు లేఖ రాయడంపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. బుధవారం రాత్రి తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడుతూబీర్ల రేట్ల పెంపు అనేది హైకోర్ట్ విశ్రాంత జడ్జి నేతృత్వంలోని ధరల నిర్ణయ కమిటీ పరిశీలనలో ఉందని తెలిపారు. కమిటీ నివేదిక వచ్చాకదానిని పరిశీలించి ధరల పెంపుపై నిర్ణయం తీసుకుంటామన్నారు. కమిటీ నివేదిక ఇవ్వకముందే రాష్ట్ర బేవరేజ్ కార్పొరేషన్ పై ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. గుత్తాధిపత్యం ఉంది కాబట్టి యుబి కంపెనీ ఒత్తిడి చేస్తోందని, ఒత్తిళ్లకు మా ప్రభుత్వం తలొగ్గదని హెచ్చరించారు. బీర్ల ధరలు 33.1 శాతం పెంచాలని యుబీ కంపెనీ కోరుతుందని, ధరలు పెంచితే మద్యంప్రియులపై భారం పడుతుందని పేర్కొన్నారు. ముడి సరుకుల ధరలు పెరిగితే మద్యం ధరలు పెరుగుతాయన్నారు. యూబీ కంపెనీ మార్కెట్ షేర్ 69 శాతం ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మొత్తం రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి బకాయిలు పెట్టిందని, వాటికి నెలకు రూ.6,500 కోట్లు నెలవారీగా అసలు వడ్డీలు చెల్లిస్తున్నామన్నారు. రూ.40 వేల కోట్ల పెండింగ్ బల్లులు ఉన్నాయని, ఇందులో ఎక్సైజ్ శాఖకు సంబంధించి రూ.2.500 కోట్ల వరకు ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ. 1130.99 కోట్లు బకాయిలు చెల్లించామని తెలిపారు. యూబీ కంపెనీకి కేవలం రూ.658.95 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందని, తెలంగాణలో యూబీ బీర్లకు సంబంధించి 14 లక్షల కేసుల స్టాక్ అందుబాటులో ఉందన్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే మద్యం ధరలు తక్కువగా ఉన్నాయని, భవిష్యత్‌లో కూడా మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో తక్కువగా ధరలు ఉండేలా చూస్తామన్నారు. యునైటెడ్ బెవరేజెస్‌కు 7-12-2023 నాటికి 407.34 కోట్లు చెల్లించాల్సి ఉంది 7-12-2023 నుంచి 7-1-2025 నాటికి 1130.99 కోట్ల బకాయిలను క్లియర్ చేశామన్నారు. యూబీ కంపెనీకి ప్రస్తుతం రూ.658.95 కోట్లు బకాయి మాత్రమే చెల్లించాల్సి ఉందన్నారు.

# తెలంగాణలో బీరు ప్రియులకు షాక్

### సరఫరా నిలిపివేసిన యునైటెడ్ బ్రూవరీస్

### ధరలు పెంచకపోవడం వల్ల భారీ నష్టాలు వస్తున్నాయని వెల్లడి




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి8:** తెలంగాణ రాష్ట్రంలో బీరు ప్రియులకు షాక్ తగిలింది. తెలంగాణకు బీర్ల సరఫరా యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ నిలిపివేయడంతో ఆ పరిస్థితి ఏర్పడింది. యునైటెడ్ బ్రూవరీస్ నిర్ణయంతో రాష్ట్రానికి ఏడు రకాలైన బీర్ల సరఫరా నిలిచిపోనుంది. ఐదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని డిస్టలరీస్ రేట్ల పెంపు ప్రతిపాదనలు ఆమోదించక పోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు యూనైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్‌కి సంస్థ యాజమాన్యం లేఖ రాయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. గత 2019 నుంచి ఇప్పటి వరకు బీర్ల ధరలు పెంచలేదని, దీంతో భారీ నష్టాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. తెలంగాణలో వినియోగిస్తున్న బీర్ల పరిమాణంలో 88 శాతం యునైటెడ్ బేవరిస్ సరఫరా చేస్తున్న కింగ్ ఫిషర్ బీరు ఉన్నట్లు పేర్కొంది. ప్రతి సంవత్సరం తమ బీర్ల సరఫరా ద్వారా రూ. 4500 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెడుతున్నట్లు వివరించింది. ఉన్నపళంగా యూనైటెడ్ బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్‌కు సమాచారం అందించడంతో దీనిపై ప్రభుత్వం ఆరా తీస్తుంది. రాష్ట్రానికి 80 శాతానికి పైగా సరఫరా అయ్యే కింగ్ ఫిషర్ బీర్లు ఆగిపోవడంపై ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పెరిగిన ఉత్పత్తి వ్యయానికి తగ్గట్లుగా ధరలు పెంచకపోవడం వల్ల సంస్థకు భారీగా నష్టాలు వస్తున్నాయని యూబీఎల్ పేర్కొంది. అందువల్ల సరఫరా నిలిపివేశామని, ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని యునైటెడ్ బ్రూవరీస్ సెబీకి పంపిన లేఖలో స్పష్టం చేసింది. మరీ దీనిపై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే విషయాలు తెలియాల్సి ఉంది. యునైటెడ్ బ్రూవరీస్‌తో సంప్రదింపులు జరిపుతారా? లేక కొత్త సరఫరా సంస్థలను రాష్ట్రానికి తీసుకు వస్తారా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మరోవైపు కింగ్ ఫిషర్ ప్రియులు ఈ నిర్ణయంతో ఆందోళన చెందుతున్నారు.

# మరో రూ.3 వేల కోట్ల రుణం

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** తెలంగాణ సర్కారు మరో రూ.3000 కోట్ల అప్పు తెచ్చింది. ఎఫ్ఆర్‌బీఎం పరిధిలో రిజర్వు బ్యాంకు నుంచి ఈ మొత్తాన్ని సేకరించింది. ఇందుకు గాను రూ.1000 కోట్ల విలువైన మూడు బాండ్లను 24 సంవత్సరాలు, 29 సంవత్సరాలు, 30 సంవత్సరాల కాలానికి రాష్ట్ర ఆర్థికశాఖ ఆర్బీఐకి జారీ చేసింది. రిజర్వ్ బ్యాంకే నేతృత్వంలో ఆన్‌లైన్ వేదికగా బహిరంగమార్కెట్‌లోజరిగిన వేలంలో పాల్గొన్న సర్కార్ రూ.3,000 కోట్ల రుణం పొందింది. ఈ విషయాన్ని రిజర్వ్ బ్యాంక్ ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇక 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని కేంద్ర ప్రభుత్వం 49,255 కోట్లకు విధించగా, రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మూడు త్రైమాసికాల్లో రూ.40,500 కోట్ల రుణం పొందింది.

# కెటిఆర్‌పై ఎసిబిలో మరో ఫిర్యాదు

**హైదరాబాద్, జనవరి 8, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి కెటిఆర్‌పై ఎసిబిలో బుధవారం మరో ఫిర్యాదు అందింది. ఓఆర్ఆర్ టెండర్లలో భారీగా అక్రమాలు జరిగాయని, దీనిపై పూర్తిగా విచారించి, నిజాలను వెలుగులోకి తేవడంతో పాటు అక్రమాలను నిగ్గు తేల్చాలని బిసి రాజకీయ ఐకాస అధ్యక్షుడు యుగంధర్ గౌడ్ ఎసిబికి తాజాగా ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదుపై ఎసిబి అధికారులు సానుకూలంగా స్పందించారని యుగంధర్ బంజారాహిల్స్‌లో ఎసిబి కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఓఆర్ఆర్‌లో వందల కోట్ల రూపాయలు చేతులు మారాయని, దీనికి కెటిఆర్ బాధ్యుడని, దీనిపై అన్ని విషయాలు ప్రజలకు తెలియాలని ఆయన తెలిపారు.

# బనకచర్లపై తెలంగాణ సర్కార్ జిఆర్ఎంబి, కెఆర్ఎంబిలకు ఫిర్యాదు

**హైదరాబాద్,జనవరి 8,ప్రభాతవార్త్త:** తెలంగాణ ప్రభుత్వం గోదావరి నుంచి కృష్ణనదికి నీటిని తరలిస్తున్న అంశంపై గోదావరి రివర్‌మేనేజ్‌మెంట్ బోర్డుకు, కృష్ణ రివర్‌మేనేజ్‌మెంట్‌కు ఫిర్యాదు చేసింది. పోలవరం ప్రాజెక్టు నుంచి నీటిని తరలించుకొని పోతున్నారు. పోతిరెడ్డిపాడు నుంచి శ్రీశైలం నీటిని తరలించుకునిపోయినట్లు ఇప్పడు నాగర్జునసాగర్ నుంచి తరలించుకొని పోవడానికి కుట్రలు చేస్తున్నారని ఎపి సర్కార్‌పై తెలంగాణ సర్కార్ ఆరోపణలు చేస్తున్నారు. సుమారురూ.80వేలకోట్లతో ఈప్రాజెక్టుకు డిపిఆర్ తయారుచేస్తున్నారు.

# తెలంగాణ టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీస్ ఫలితాలు విడుదల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి8:** తెలంగాణ టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్‌సీస్ ఫలితాలను టిజిపిఎస్‌సి విడుదల చేసింది. ఎంపికైన 171 మంది అభ్యర్థుల జాబితాను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. 2023 జూలైలో టిపిబిఓ ఉద్యోగాలకు రాత పరీక్ష జరగ్గా, అక్టోబర్ నుంచి డిసెంబర్ 23 వరకు సర్టిఫికేట్ వెరిఫికేషన్ నిర్వహించింది.

# రేవంత్ యేడాది పాలనలో కోతలు, ఎగవేతలు

### తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరా బాద్, జనవరి8:** రాష్ట్రంలో సీఎంగా రేవంత్ రెడ్డి పాలన ఏడాది అయి పోయింది. ఏడాదిలో ఏమన్నా చేసిం డా అంటే.. అయితే కోతలు, లేక పోతే ఎగవేతలు, కాదంటే కేసులు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. బుధవారం తెలంగాణలో భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ డైరీ ఆవిష్కరణ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. గతంలో డైరీ ఆవిష్కరణ కార్యక్రమాలు తెలంగాణ ఉద్యమ సభలుగా విలసిల్లినయి, ఉద్యమానికి గొప్ప ఊతమిచ్చాయి. ఈ డైరీ తిరగే స్తుంటే 14 ఏండ్ల ఉద్యమ ప్రస్థానం, మన పార్టీ సాధించిన విజయాలు కళ్లముందు కనిపిస్తున్నాయి. ప్రతి పార్టీ నాయకుడు, కార్యకర్తలు ఈ డైరీని తమ దగ్గర ఉంచుకోవాల్సిన అవసరం ఉంది. ఆనాటి డైరీ ఆవి ష్కరణ సభలు రాష్ట్ర సాధనకు ఉప యోగపడితే, నేటి డైరీ ఆవిష్కరణ సభ బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని తెలపడానికి, తిరిగి అధికారంలోకి తెచ్చుకోవడానికి ఉపయోగపడాలని హరీశ్‌రావు సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు తెస్తే.. వాటికి కోతలు పెట్టారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన వాటిని కూడా ఎగవేస్తున్నారు. ప్రశ్నించే వాళ్లపై కేసులు పెడుతు న్నారు. ఇంతకుమించి రేవంత్ రెడ్డి సాధించినదైతే ఏమీ లేదు అని పేర్కొన్నారు. మానకొండూరు సభలో నేను మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డీ నువ్వు రుణమాఫీ ఎగ్గొట్టినవు, రైతుబంధు ఎగ్గొట్టినవు, తులం బంగారం ఎగ్గొట్టినవు, మహిళలకు మహాలక్ష్మీ ఎగ్గొట్టినవు, వృద్ధులకు రూ.4 వేల ఆసరా పెన్షన్ ఎగ్గొట్టినవు అని ఆరోపించారు. నీ పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు, ఇప్పటినుంచి నువ్వు ఎగవేతల రేవంత్ రెడ్డివి అన్నాను. ఎగ్గొట్టి నోన్ని ఎగ్గొట్టిండు అంటే కూడా తప్పేనా? అని ప్రశ్నించారు. ఇదన్నందుకు మానకొండురు పోలీస్ స్టేషన్‌లో నా మీద కేసు పెట్టిండు. ఇపుడు పోలీస్ స్టేషన్‌కు రమ్మని నాకు నోటీసుల మీద నోటీసులు వస్తున్నాయి అని చెప్పారు. నువ్వు ఎగ్గొట్టింది నిజం కాదా, నువ్వు కోతలు పెట్టింది నిజం కాదా? అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# రేపు తెల్లవారుజామున ఆగమోక్తంగా తెరచుకోనున్న వైకుంఠద్వారాలు!

### ఉదయం 5గంటల నుండి ప్రముఖులకు స్వామి దర్శనం

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి ఘడియల సంద ర్భంగా కలియుగవైకుంఠం ఏడకొండ ల్లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠద్వారాలు శుక్రవారం వేకువ జామున (రేపు)2గంటలకు తెరచు కోనున్నాయి. వైఖానస ఆగ`మోక్తంగా విశేష పూజాది కార్యక్ర మాలు, కైంకర్యాలు నిర్వహించిన అనంతరం శ్రీవారి ఆలయ అర్చకులు, అధి కారులు తెల్లవారుజామున 2గంటలకు బంగారువాకిలికి సమీపంలో ఉన్న వైకుంఠద్వారాలను తెరవనున్నారు. ఆ తరువాత ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుకు ఏకాంతంగా అభిషేకం నిర్వహించి విశేష ఆభరణాల అలంకరణ చేస్తారు. కైంకర్యాలు ముగిసిన తరువాత రేపు ఉదయం 5గంటల నుండి తిరుమలకు చేరుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, టిటిడి బోర్డు సభ్యులు వారివారి కుటుంబాలతో కలసి వైకుంఠద్వార దర్శనం చేసుకోనున్నారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం హారతి లేని లఘుదర్శనం కల్పిస్తారు. **రేపు స్వర్ణరథం:** వైకుంఠ ఏకాదశి పర్వదినాన శుక్రవారం ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు స్వర్ణరథం ఆలయ మాఢవీధుల్లో జరగనుంది. విశేష అలంకరణలో మలయప్పస్వామిస్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీ దుల్లో భక్తులను కటాక్షించనున్నారు. ఆ తరువాత ఉత్సవమూర్తులు వాహన మండపంలోనే సాయంత్రం 4గంటల వరకు ఉంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు.

# తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి



**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ మంచి జరగాలని, అందరూ సంతోషంగా ఉండా లని తెలంగాణా మంత్రి శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో కుటుంబంతో కలసి ఆయన ఆలయంలోనికి చేరు కున్నారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వీరికి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. తెలంగాణా ప్రజలు నూతన సంవత్సరంలో ఆనందంగా ఉండాలని కోరారు.

# సామాన్యభక్తుల దర్శనాలకే ప్రాధాన్యత

**తిరుమల,జనవరి 8ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలతో కలిపి పదిరోజుల వైకుంఠ ద్వార దర్శనాలు సామాన్యభక్తులకే ప్రాధాన్యతనిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్పష్టం చేశారు. టికెట్లు, టోకెన్లు లేని భక్తులకు పదిరోజులు దర్శనాలు ఉండవని, తిరుమలకు వచ్చి ఏర్పాట్లు, స్థానిక ఆలయాలు, సందర్శన ప్రాంతాలను దర్శించుకోవచ్చన్నారు. దర్శన టిక్కెట్లు, టోకెన్లు పొందిన భక్తులు నిర్దేశిత రోజు, సమయానికి తిరుమలకు రావాలని విజ్ఞప్తి చేశారు.

